www.vishalabharati.com
epaper:vishalabharati.com

బుధవారం, హైదరాబాద్
13 సెప్టెంబర్ 2023

# విశాల భారతి

GREATER HYDERABAD

తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

మీకు వత్తిడి లేని జర్నలిజంపై ఆసక్తి ఉందా..? అయితే మీకు ఆ అవకాశాన్ని మేం కల్పిస్తాం. స్థానిక సమస్యలపై అవగాహనతో కూడిన అనుభవం ఉంటే చాలు.. సమాజహితమే లక్ష్యంగా వెలువడి, ఎంతో నిబద్ధతతో తక్కువ కాలంలోనే రాష్ట్ర వ్యాప్తంగా శరవేగంగా విస్తరిస్తున్న 'విశాల భారతి' తెలుగు దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది. ఉమ్మడి రంగారెడ్డి, హైదరబాద్ మెదక్ జిల్లాల్లో పనిచేసేందుకు జిల్లా ఇన్‌చార్జిలు, మండల రిపోర్టర్లు కావలెను. జర్నలిజంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.

సంప్రదించవలసిన నంబర్లు
ఫోన్ : 85004 62531,99084 15381
మెయిల్ : ashokvbnews@gmail.com



## అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలకు వారధిగా ఉంటూ ప్రజలకు అందిస్తున్న అంగన్వాడీలను రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రాజెక్ట్ అధ్యక్షరాలు జయమ్మ డిమాండ్ చేశారు.

3



## గిరిజన విద్యార్థులకు సైన్స్ పై అవగాహన

లంగాణ ప్రాంతంలోని గిరిజన/గ్రామీణ పాఠశాల విద్యార్థులలో శాస్త్ర విజ్ఞానం (సైన్స్ )పై అవగాహన ఏర్పరచి, కార్యాచరణ ఆధారిత అభ్యాసం ద్వారా శాస్త్రం పట్ల వారి వైఖరిని మార్చే లక్ష్యంతో వైజ్ఞానిక ప్రదర్శన, క్విజ్ పోటీలను హైదరాబాద్ లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం నిర్వహించనున్నది.

5



## ప్రజా అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి

ప్రజా అవసరాలకు అనుగుణంగా డివిజన్ పరిధిలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు రామచంద్రపురం కార్పొరేటర్ బురుగడ్డ పుష్ప నగేష్ అన్నారు.

5




2

## ఆత్మీయుడికి మద్దతుగా

# ముదిరాజ్‌ల ఆత్మీయ సమ్మేళనం

ముఖ్య అతిథిగా పాల్గొన్న యువనేత 'నీలం'

'ఎన్ఎంఆర్' యువసేనలో చేరిన మాజీ ఎంపీటీసీ చింతల దీప



## గ్రామస్తులకు పట్టాల పంపిణీ



**మేడ్చల్,విశాలభారతి:** మండలంలోని బొమ్మరాసిపెట్ గ్రామంలో ఎన్నో ఏండ్లుగా ఉన్న సమస్యను పరిష్కారిస్తూ 150 మంది గ్రామస్తుల ప్లాట్ల పట్టాలను గ్రామస్తులకు మంత్రి మల్లారెడ్డి పంపిణీ చేశారు. గతంలో 346 కుటుంబాలకు పంపిణీ చేస్తామని చెప్పి తీరా తమ పార్టీ కార్యకర్తలకు మాత్రమే ఇచ్చారని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, జడ్పీటీసీ అనిత, స్థానిక ఎంపీటీసీ ఇందిర, సర్పంచ్ గీత మహేందర్, తహసిల్దార్, అధికారులు, మండల పార్టీ అధ్యక్షులు సుదర్శన్, కంఠం కృష్ణారెడ్డి రైతు బంధుకో కన్వీనర్, పక్క గ్రామాల సర్పంచులు మురాహరి పల్లి భాస్కర్, మూడు చింతలపల్లి జాం రవి, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు

- కళ్ళు కనబడని వారికి సేవ చేస్తే ఆ భగవంతుడికి సేవ చేసినట్టే
- ట్రస్ట్ చైర్మన్,మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్
- కుల,మత,వర్గ,విభేదాలు లేకుండా అందరికీ ట్రస్టు సేవలు

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** మానవసేవే మాధవసేవాన్ని సందేశం మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్,మాజీ మారబోయిన బిక్షపతి యాదవ్ అన్నారు. మనకు ఉన్నంతలో ఎదుటివారికి సహాయపడడం ఎంతో గొప్ప విషయమని అన్నారు.మంగళవారం కొండాపూర్ డివిజన్ ప్రేమనగర్ నగర్

..మిగతా | 2 | లో




## చట్టసభల్లో ప్రాతినిధ్యం లేని వడ్డెర్లు

### బీఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**హైదరాబాద్,విశాల భారతి:** తరతరాలుగా వడ్డెర్లును రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకుగానే వాడుకుంటున్నాయి తప్ప వారి సంక్షేమాన్ని పట్టించుకోవడంలేదని బీఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శించారు. నేటికీ కూడా వడ్డెర్లులకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించడంలో ఆధిపత్య పాలకులు పూర్తిగా విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్టసభల్లో వారి ప్రాతినిధ్యం ఎక్కడ అని ప్రశ్నించారు. మంగళవారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ప్రతినిధుల మహాసభ జరిగింది. ఈ సమావేశానికి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హాజరై మాట్లాడుతూ వడ్డెర్లులో విద్య, ఉద్యోగ,ఉపాధి ఆర్థిక రాజకీయ రంగాల్లో వెనుకబడ్డారని వడ్డెర కుల అభ్యున్నతికి ఏకైక పరిష్కారం రాజ్యాధికారం ఒకటేనన్నారు. చట్టసభల్లో అవకాశాలు కల్పించకుండా వడ్డెరలను సామాజిక ఆర్థిక రాజకీయంగా పాలకులు అణిచివేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర అసెంబ్లీలో వడ్డెర సామాజిక వర్గం నుంచి ఒక్క ఎమ్మెల్యే కూడా లేరని

..మిగతా | 2 | లో



# సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు

- **కళ్ళు కనబడని వారికి సేవ చేస్తే ఆ భగవంతుడికి సేవ చేసినట్టే**
- **ట్రస్ట్ చైర్మన్,మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్**
- **కుల,మత,వర్గ,విభేదాలు లేకుండా అందరికీ ట్రస్టు సేవలు**
- **ట్రస్ట్ సెక్రటరీ రవికుమార్ యాదవ్**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** మానవసేవే మాధవసేవాన్ని సందేశం మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్,మాజీ మారబోయిన బిక్షపతి యాదవ్ అన్నారు. మనకు ఉన్నంతలో ఎదుటివారికి సహాయపడడం ఎంతో గొప్ప విషయమని అన్నారు.మంగళవారం కొండాపూర్ డివిజన్ ప్రేమనగర్ నగర్ 'బి' బ్లాకులో సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని ట్రస్ట్ సెక్రటరీ రవికుమార్ యాదవ్ తో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతోమంది పేదవారు తమ ట్రస్టు ద్వారా లబ్ధి పొంది సంతృప్తి వ్యక్తం చేస్తుంటే మాకెంతో గౌరవంగా ఉందని ట్రస్టు నిర్వాహకులు తెలిపారు.కుల,మత,ప్రాంత విభేదాలు లేకుండా ట్రస్ట్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని వినియోగించుకొని ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలన్నారు. మీ పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానికులు రాధాకృష్ణ యాదవ్, గోపాలకృష్ణ,ఆంజనేయులు సాగర్, రాజు,చంద్రశేఖర్ యాదవ్,రహమతుల్లా,రామ్ రెడ్డి,శంకర్,రంగన్న,నరసయ్య, పద్మ,నర్మదా,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# చట్టసభల్లో ప్రాతినిధ్యం లేని వడ్డెర్లు

**మొదటిపేజీ తరువాయి**

గుర్తుచేస్తూ రాజకీయంగా న్యాయం చేసే ఏకైక పార్టీ బిఎస్పీ పార్టీ ఒకటే అన్నారు.

బిజెపి ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ మాట్లాడుతూ వృత్తులు ఉన్న టెక్నాలజీ వచ్చి శ్రమను తగ్గించాలి తప్ప.. జీవనోపాధిని పోగొట్ట వద్దన్నారు. వృత్తిలో కొనసాగుతున్న వారు కేవలం జీవనోపాధి కోసమేనని తెలిపారు. ఫెడరేషన్లకు డబ్బులు కేటాయించి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకుండా ఈ జాతులను కెసిఆర్ ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. గుట్టలు వాతావరణ సమతుల్యాన్ని కాపాడతాయని గుట్టల కేటాయింపులో వృత్తి చేసుకునే వడ్డేరులకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వడ్డెరలను ఎస్టీ జాబితాలో పెట్టాలని డిమాండ్ ఉందని బిజెపి వస్తే మీకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం వ్యవస్థాపకులు, రాష్ట్ర అధ్యక్షులు పల్లపు సమ్మయ్య, నగేష్ మాట్లాడుతూ పారిశ్రామికరణ వలన కులవృత్తులు అంతరించిపోతున్నందున ప్రత్యమ్మయ ఉపాధి లేక వడ్డెర్లు అడ్డ కూలీలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఆయా రాజకీయ పార్టీలు వడ్డెర్లు సమస్యలు, అభివృద్ధి కోసం వారి మేనిఫెస్టోలో చేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సుమారు 20 లక్షల మంది వడ్డెర్లు ఉన్నప్పటికీ కనీస రాజకీయ ప్రాతినిధ్యం లేదని, రానున్న ఎన్నికల్లో 4 అసెంబ్లీ, 1 పార్లమెంట్, 2 ఎమ్మెల్సీ స్థానాలను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంచార జాతుల రాష్ట్ర అధ్యక్షులు ఒంటెద్దు నరేందర్, సంఘం ప్రధాన కార్యదర్శి గండికోట కృష్ణ, దుర్గయ్య, పల్లపు రవీందర్, ఐలయ్య, సతీష్, రాపోలు సమ్మయ్య పాల్గొన్నారు.





# ఆత్మీయుడికి మద్దతుగా ముదిరాజ్‌ల ఆత్మీయ సమ్మేళనం

**పటాన్ చెరువిశాలభారతి :** గుమ్మడిదల మండలం బొంతపల్లిలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నీలం మధుకు మద్దతుగా ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి యువనేత నీలం మధు ముదిరాజ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తమ అభిమాన నేతకు ఘన స్వాగతం పలికారు. మహిళలు నీలం మధుకు రాఖీలను కట్టి తమ మద్దతు తెలిపి, ఆత్మీయత చాటుకున్నారు. ఈ సమ్మేళనంలో పలువురు మాట్లాడుతూ బీఆర్ఎస్ పటాన్ చెరు టికెట్ నీలం మధు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 65 లక్షల జనాభా ఉన్న ముదిరాజ్ సామాజిక వర్గానికి కెసిఆర్ ఒక్క టికెట్ కూడా కేటాయించకుండా మొండి చెయ్యి చూపడం సరికాదన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి కేసీఆర్ పునరాలోచించి పటాన్ చెరు టికెట్ నీలం మధుకు కేటాయించాలని కోరారు.

**న్యాయం జరుగుతదని నమ్మకముంది..**
**వేచి చూద్దాం..లేదంటే మన సత్తా చూపుదాం..**
**- నీలం మధు ముదిరాజ్**

ముఖ్యమంత్రి కెసిఆర్ పటాన్ చెరు టిక్కెట్టుపై పునరాలోచించి నిర్ణయం తీసుకుంటారని, తనకు న్యాయం జరుగతని నమ్మకం ఉందని నీలం మధు ముదిరాజ్ తెలిపారు. తనకు వెన్నుదన్నుగా నిలుస్తున్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. 65 లక్షల జనాభా కలిగిన ముదిరాజ్ సామాజిక వర్గాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ విస్మరించడం తనకు దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. బీఆర్ఎస్ అధిష్టానం ఏం నిర్ణయం తీసుకుంటుందో వేచి చూద్దామని, న్యాయం చేయని పక్షంలో మన సత్తా ఏందో చూపుదామని నీలం మధు అన్నారు. ఈ కార్యక్రమంలో మత్సశాఖ డైక్టర్లులు వెంకటేశ్, మహేష్, శ్రీనివాస్, అధ్యక్షులు సత్యానారాయణ, వార్డు సభ్యులు మల్లేష్, హరికృష్ణ,





శంకర్, ఏల్లేష్, శంకర్, మల్లేష్,బిక్షపతి, రామకృష్ణ, మల్లేష్, వీరేష్, గోపాల్, నర్సింలు, శంకరయ్య, వెంకటేశ్, ముదిరాజ్ సంఘం సభ్యులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# పెద్దిసుధీర్ రెడ్డికి ఓయూ డాక్టరేట్ ప్రధానం

ఓయూ,విశాలభారతి: ఉస్మానియా విశ్వవిద్యాలయం, సైన్సు కలశాల కెమిస్ట్రీ విభాగంలో ప్రస్తుత తెలంగాణ మహిళ యూనివర్సిటీ వీసీ ప్రో.యం.విజ్జులత పర్యవేక్షణ లో ( గైడ్ ), " ఇన్ సిలికో డిజైన్,సింథసీస్ అండ్ బయోలజికాల్ ఈవ్యాల్యూషన్ ఆఫ్ న్యూయాంటీ క్యాన్సర్ ఏజెంట్స్ టార్గెటింగ్ పిమ్మ్ కైనేసస్ " అనే అంశంపై పెద్ది.సుధీర్ రెడ్డి తన పరిశోధన గ్రంధాన్ని సమర్పించడంతో ఆయనకు ఓయూ పరీక్షల విభాగం ఓయూ డాక్టరేట్ ను ప్రధానం చేస్తున్నట్లు ప్రెస్నోట్ విడుదల చేశారు. సుధీర్ రెడ్డి వరంగల్ జిల్లాలోని ధర్మసాగర్ మండలం లోని ఉనికిచెర్ల గ్రామంలో గోపాల్ రెడ్డి, జయప్రద దంపతులకు జన్మించారు. హైదరాబాద్ నగరంలో ఇంటర్ , చేసి ఓయూలో ఇంటిగ్రేటెడ్ పీజీ విభాగం లో ఓయూ ఫస్ట్ ర్యాంక్ పొందారు. తరువాత జాతీయ స్థాయిలో సీఎస్ఐఆర్ లో 2017 లో, 49, మరియు 2015 సం, లో 59 ర్యాంక్ లతో సత్తాచాటారు.దీనితో ఓయూ కెమిస్ట్రీ విభాగం లో 2018 సంవత్సరం లో పీహెచ్డీ లో అడ్మిషన్ పొంది.నేడు పీహెచ్డీ ని పూర్తి చేశారు. పలు జాతీయ, అంతర్జాతీయ స్థాయి జర్నల్స్ లలో తన వ్యాసాలు ప్రచురించబడ్డాయి.సుదీర్ రెడ్డి జాతీయ స్థాయిలో "ఇన్స్పైర్ పెలోషిఫ్ ", గేట్ , సెట్ లలో ప్రతిభ కనబరుస్తూ, అర్హత పొందారు. ఆ సందర్భంగా సుధీర్ రెడ్డి ని విభాగం అధ్యాపకులు, విద్యార్థులు, గ్రామస్థులు అభినందించారు. పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. సుధీర్ రెడ్డి తన గైడ్ ప్రో.విజ్జులత,విభాగం అధ్యాపకులకు,రీసెర్చ్ స్కలర్స్ కు కృతజ్ఞతలు చెప్పారు.



# సనత్‌నగర్‌లో టీడీపీ మౌనదీక్ష

**విశాల భారతి, హైదరాబాద్:** నారా చంద్రబాబు నాయుడు గారి అక్రమ అరెస్టుకు నిరసనగా మంగళవారం సనత్ నగర్ నియోజకవర్గం లోని గాంధీ విగ్రహం వద్ద రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షుడు శ్రీపతి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో మౌన దీక్ష కార్యక్రమం నిర్వహించారు. పొలిట్ బ్యూరో మెంబర్ బక్కని నర్సింలు, మాజీ ఎమ్మెల్యే కాట్రగడ ప్రసూన, క్రమశిక్షణ విభాగం సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు, జాతీయ అధికార ప్రతినిధి నన్నూరి నర్సి రెడ్డి , ఉపాధ్యక్షుడు సామ భూపాల రెడ్డి , ప్రధాన కార్యదర్శులు ఐలయ్య యాదవ్ , ఆరిఫ్ , పార్లమెంట్ అధ్యక్షుడు పిన్నమ్మనేని సాయిబాబా , గోపాల్ రెడ్డి , ఆనంద్ , శేఖర్ రెడ్డి , సికింద్రాబాద్ ఇన్చార్జ్ వల్లారపు శ్రీనివాస్ , ఖైరతాబాద్ ఇన్చార్జి శ్రీనివాస్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



విశాలభారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
03
బుధవారం,
13 సెప్టెంబర్ 2023
హైదరాబాద్

# అంకితభావంతో పనిచేయడం వల్ల సంస్థ అభివృద్ధి

- చెంగిచెర్ల డిపో లో అధిక లాభాలు
- డిపో మేనేజర్ కవిత సిబ్బంది కృషి అభినందనీయం.
- ఆర్టీసీ సికింద్రాబాద్ డివిజనల్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ బి కృపాకర్ రెడ్డి.




**మేడిపల్లి,విశాలభారతి:** ఆర్టీసీ ఉద్యోగులు అంకితభావం తో పనిచేయటం వల్లనే సంస్థ అభివృద్ధి చెంది లాభాల బాటలోకి వచ్చిందని ఆర్టీసీ సికింద్రాబాద్ డివిజనల్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ బి కృపాకర్ రెడ్డి తెలిపారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో అధిక లాభాలు తీసుకువచ్చిన కండక్టర్లు, ఆయిల్ పొదుపు చేసిన డ్రైవర్ లకు ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్పెక్టర్ శ్యాంసన్ జోసెఫ్, ఘట్ కేసర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కృష్ణంరాజు, డిపో మేనేజర్ కే కవిత లతో కలిసి ఆర్టీసీ ప్రగతి చక్ర అవార్డులతో పాటు క్యాష్ అవార్డులను మంగళవారం అందజేశారు. ఆర్టీసీ ఎండిగా సజ్జనార్ బాధ్యతలు చేపట్టిన నుండి ఆర్టీసీ సంస్థలో విప్లవాత్మక మార్పులు వచ్చి ఆక్యుపెన్సి రేటు పెరిగిందన్నారు. దీంతో సంస్థ ఆదాయాన్ని పెంచడంతోపాటు ప్రయాణికులకు వినూత్న సేవలు అందించేందుకు ఆయన చేసిన కృషి ఫలించిందని చెప్పారు. చెంగిచెర్ల డిపోలో అధిక ఆదాయాన్ని తీసుకురావటంలో డిపో మేనేజర్ కవిత, సిబ్బంది, ఉద్యోగులు చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. రాచకొండ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్పెక్టర్ శ్యాంసన్ జోసెఫ్ మాట్లాడుతూ అన్ని సంస్థలలోకెల్లా ఆర్టీసీ సంస్థలో పనిచేస్తున్న డ్రైవర్ లు మంచి డ్రైవింగ్ మెలకువలు తెలిసి ప్రమాద రహితంగా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ జామ్ కాకుండా డ్రైవర్లు బస్సులను నడపాలని ప్రమాదాలు జరిగేందుకు ఏలాంటి ఆస్కారం ఇవ్వకుండా నిరంతరం పని చేయాలని సూచించారు. రోడ్డుపై నడిచేవాళ్ళు, కుటుంబ సభ్యులు సురక్షితంగా ఉండేలా విధి నిర్వహణ ఉండాలని సూచించారు. విధులు నిర్వహించే ముందు మానసిక ప్రశాంతితో ఉండాలని చెప్పారు. అత్యుత్తమంగా విధులు నిర్వహించి అవార్డులు అందుకున్న డ్రైవర్, కండక్టర్లు, మెయింటెనెన్స్ సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఘట్ కేసర్ ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ కృష్ణంరాజు, చెంగిచెర్ల డిపో మేనేజర్ కే కవిత, అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) ఆనందరావు, అసిస్టెంట్ మేనేజర్ (మెకానికల్), సుబ్రహ్మణ్యం, డిప్యూటీ సూపరిండెంట్ (పర్సనల్) సత్యన్, డిప్యూటీ సూపర్డెంట్ (ఫైనాన్స్) అశోక్ కుమార్, సూపర్ వైజర్లు, సిబ్బంది, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

**షాద్ నగర్,విశాలభారతి:** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలకు వారధిగా ఉంటూ ప్రజలకు అందిస్తున్న అంగన్వాడీలను రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రాజెక్ట్ అధ్యక్షరాలు జయమ్మ డిమాండ్ చేశారు. అంగన్వాడి ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ మంగళవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో అంగన్వాడీలు ప్రభుత్వాలకు వారధిగా ఉంటూ అన్ని సేవలు చేస్తున్న కనీస వేతనం అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని పేర్కొన్నారు. కరోనా సమయంలో గ్రామాలలో సేవలందించిన అంగన్వాడీ కార్యకర్తలకు ప్రభుత్వాలు ఆరోగ్య భీమా కార్డులు అందజేయాలని ఆమె డిమాండ్ చేశారు. సంవత్సరాల తరబడి ప్రజల కోసం పనిచేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలకు కనీస వేతనం 26వేల రూపాయలు చెల్లించడంతోపాటు రిటైర్మెంట్ ఉద్యోగులకు పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని కోరారు. కుటుంబాలను వదిలి ప్రజల కోసం పనిచేస్తున్న అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, లేదా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



# విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే మార్గ నిర్దేశకుడు గురువు

**మేడ్చల్, విశాలభారతి:** శామీర్ పేట్ మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల, జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ విద్యార్థికి విద్యాబుద్ధులతో పాటు సమాజంలో మంచి చెడులు నేర్పించి మంచి సమాజాన్ని ఏర్పాటు చేయడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఉపాధ్యాయులు సమాజానికి మార్గం నిర్దేశకులు వారిని గౌరవించి గురుపూజ దినోత్సవం నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు.15 మంది మండల స్థాయిలో ముగ్గురు జిల్లా స్థాయిలో ఉత్తమ అవార్డులు అందుకున్న వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వసంతకుమారి, ఎంపిటిసి ఇందిరా, టిఎస్యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు జయసింహారెడ్డి, మండల అధ్యక్షుడు తిరుమలేష్ ,ప్రధాన కార్యదర్శి కుమార్, టీఎస్ జిల్లా అధ్యక్షుడు సత్తిరెడ్డి, టిపిఆర్టియు అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటేశం, పిఆర్ టియుటిఎస్ అధ్యక్షుడు మహేష్, ప్రధాన కార్యదర్శి మురళి, ఎస్టియుటిఎస్ సుధాకర్ ,రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మరమ్మత్తుల కారణంగా గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం

**మేడ్చల్ ,విశాలభారతి:** శామీర్పేట్ మండలంలోని అలియాబాద్ విద్యుత్ సబ్ స్టేషన్ ఏఈ శ్రీనివాస్ గౌడ్ 3311 కెబి లక్ష్మాపూర్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని 11 కే బి నారాయణపూర్ పీడర్ల లో మరమ్మతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కారణంగా బుధవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు లక్ష్మాపూర్ నారాయణపూర్ వ్యవసాయ క్షేత్రాలు నారాయణపూర్ గ్రామం పరిశ్రమల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ విషయాన్ని గుర్తించి ప్రజలు వినియోగదారులు సహకరించాలని కోరారు.



# గణేష్ ఉత్సవ మరియు నిమజ్జనపై కలెక్టరేట్ లో సమావేశం



**మేడ్చల్,విశాలభారతి:** మేడ్చల్ మల్కాజ్ గిరి కలెక్టరేట్ కార్యాలయంలో గణేష్ ఉత్సవ మరియు నిమజ్జనంపై సమావేశం నిర్వహించారు. గణేష్ ఉత్సవాల్లో భాగంగా ఎక్కడ అవాంఛనీయ ఘటనలు,ఇబ్బంది జరగకుండా తగ్గిన చర్యలు తీసుకొవాలని జాయింట్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు. పర్మిషన్లు ఇచ్చేటప్పుడు అన్ని జాగ్రత్తలు చెప్పిన తర్వాతే ఇవ్వాలనీ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు డిఆర్ఓ హరిప్రియ, డిసిపి గిరిధర్, భాగ్యనగర్ ఉత్సవ కమిటీ సభ్యులు, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్లు, సంబంధిత శాఖ అధికారులు తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



# హత్యకేసును చేధించిన పోలీసులు

## భూ తగాదాలతో హత్య చేశారని వెల్లడి

**విశాల భారతి, హైదరాబాద్:** మేడ్చల్ జిల్లా, జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని, లక్ష్మీ నరసింహ కాలనీకి చెందిన, చాట్ల వేణు (35) గత మూడు రోజుల కింద.. చెన్నాపురం చౌరస్తా నుంచి, స్కూటీపై తన మిత్రులతో కలిసి ఇంటికి వెళ్తున్నప్పుడు, చాట్ల వేణుని వెంబడించి, షిఫ్ట్ కారుతో, స్కూటీని ఢీ కొట్టి, స్కూటీ కింద పడిపోవడంతో అతి కిరాతకంగా గొంతు కోసి చంపి పారిపోయారు. ఈ హత్య కేసును సవాల్గా తీసుకున్న జవహర్ నగర్ పోలీసులు, మల్కాజ్గిరి ఎస్వోటీ టీమ్, ప్రత్యేక టీమ్లుగా ఏర్పడి, ఐదుగురు నిందితులను అరెస్ట్చేసి, జవహర్ నగర్ పోలీసులు, మల్కాజ్ గిరి ఎస్వోటీ సంయుక్తంగా, ఇన్చార్జి డీసీపీ, గిరిధర్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చాట్ల వేణుతో లక్ష్మణ్ అనే వ్యక్తికి, భూ తగాదాలు ఉండడం వల్ల కిరాయి హంతకులను ఏర్పాటు చేసుకొని, కనీసం నెల నుంచి రెక్కీ నిర్వహించి, హత మార్చడం జరిగిందని తెలిపారు. ఈ కేసులో ఐదుగురు నిందితులను ఒక షిఫ్ట్ కారు, ఐదు సెల్ ఫోన్లు, రెండు ద్విచక్ర వాహనాలను, నిందితులు ఉపయోగించిన 5, కత్తులను, స్వాధీనం చేసుకుని, అరెస్ట్చేసి, కోర్టులో నిందితులను హాజరు పరిచామని తెలిపారు. ఈ కేసులో చాకచక్యంగా నైపుణ్యం చాటి, నిందితులను పట్టుకున్న, జవహర్ నగర్ సీఐ సీతారాం, పోలీస్ సిబ్బందిని, డీసీపీ గిరిధర్ అభినందించారు.



# విద్యార్థులకు గ్లాసుల పంపిణీ చేసిన మాజీ సర్పంచ్

**మేడ్చల్,విశాలభారతి:** మూడు చింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు లక్ష్మాపూర్ మాజీ సర్పంచ్ కటికల శ్యామల విద్యార్థులకు 370 గ్లాసుల పంపిణీ చేశారు. అనంతరం ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుంచి నాణ్యమైన విద్య, సామాజిక బాధ్యతలతో పాటు పరిసరాల వ్యక్తిగత పరిశుభ్రతలను పాటించాలన్నారు. విద్యార్థులు స్కూల్లో రాగి జావా, మధ్యాహ్నం భోజనంలో నీళ్లు తాగడానికి గ్లాసుల పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
04
బుధవారం,
13 సెప్టెంబర్ 2023
హైదరాబాద్

# తెలంగాణలో రానున్నది ఇందిరమ్మ రాజ్యమే

- ఇందిరమ్మ రాజ్యం పునర్నిర్మాణానికి యువత కదలాలి
- మసీద్ బండ వడ్డెర బస్తీ కి చెందిన 50 మంది యువకులు కాంగ్రెస్ లో చేరిక




**శేరిలింగంపల్లి,విశాలభారతి:** తెలంగాణలో రాష్ట్రంలో రానున్నది ఇందిరమ్మ రాజ్యమేనని ,ఎగిరేది కాంగ్రెస్ పార్టీ జెండాయేనని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మారబోయిన రఘునాథ్ యాదవ్ అన్నారు. మంగళవారం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మసీద్ బండ వడ్డె బస్తీ కాలనీ లోని 50 మంది యువకులు ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఈ నయా నిజాం (కేసిఆర్)పరిపాలన తరిమికొట్టి ఇందిరమ్మ రాజ్య స్థాపన కోసం ప్రతి ఒక్క యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు. అందుకు మనమంతా ఏకతాటిపై,కలిసికట్టుగా శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి మొదలు పెట్టాలని కోరారు.కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చిన నేనున్నానని ఆయన భరోసాని ఇచ్చారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మల్లేష్,వెంకటేష్, వెంకట్ రాములు,సంజు,శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



# ఫామ్ హౌజ్ కే పరిమితం...

**మేకల సారంగపాణి..**

**సీతాఫల్మండి,విశాల భారతి:** గత తొమ్మిదేళ్లుగా ప్రజలను మోసపూరిత వాగ్దానాలతో మభ్యపెడుతున్న సీఎం కేసీఆర్ ఈ సారి ఫామ్ హౌజ్ కే పరిమితం అవుతారని బీజేపీ మహంకాళి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి పేర్కొన్నారు. సికింద్రాబాద్ లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ గద్దెనెక్కినప్పటి నుంచి ఏ ఒక్క సంక్షేమ పథకం అమలుకు నోచుకోలేదని త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం కుటుంబ పాలనకే పరిమితమైందని విమర్శించారు. కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను ఏ ఒక్కటి నెరవేర్చలేదని, ఎన్నికలకు ముందు తెలంగాణ రాష్ట్ర విమోచనదినోత్సవం జరపాలంటూ పదే పదే చెప్పిన కేసీఆర్ గత తొమ్మిదేళ్లుగా ఏనాడు విమోచన దినోత్సవాన్ని జరుపలేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగాలకు నోటిఫికేషన్లు వేయకుండా నిరుద్యోగ యువతను మోసం చేశారని, వారికి ఇస్తానన్న రూ.3116ల నిరుద్యోగ భృతి కాగితాలకే పరిమితం చేశాడన్నారు. ఇప్పటికే కేసీఆర్ ప్రభుత్వం ప్రతి నిరుద్యోగికి రూ.1.68లక్షలు బకాయి పడ్డాడని, ఆ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.అన్ని వర్గాలను మోసం చేస్తున్న కేసీఆర్ కుటిల రాజకీయాలను నిరసిస్తూ నిరుద్యోగులకు మద్దత్తుగా నిరుద్యోగ నిరసన దీక్షను చేపట్టినట్లు చెప్పారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేపట్టే ఈ 25 గంటల నిరసన దీక్ష ఇందిరా పార్కు వద్ద లక్ష మందితో సాగుతుందన్నారు. ఈ దీక్షను విజయవం చేసేందుకు బీజేపీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.ఈ సందర్భంగా బుధవారం సికింద్రాబాద్ నుంచి ఇందిరాపార్క్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బండ కార్తీక రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ కందాడి నాగేశ్వర్ రెడ్డి, ఆధం విజయ్ కుమార్, రవిప్రసాద్, హరి, మల్లికంటి వీరన్న, పోచయ్య యాదవ్, రాము తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాల అమలులో రాష్ట్రం ముందంజ

**ఎంపీపీ రవీందర్ యాదవ్**

**షాద్ నగర్,విశాలభారతి:** దేశంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేయడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ముందుందని ఎంపీపీ రవీందర్ యాదవ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వేముల నర్వ, చింతకుంట పల్లి, సుందరాపురం, కాకునూరు గ్రామాలలో అభివృద్ధి పనులకు ఎంపీపీ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్నట్లు ఆయన వివరించారు. మండలంలో మారుమూల గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని లక్ష్యంతో దర్గా నుండి చింతకుంటపల్లి గ్రామం వరకు ఉన్న బీటీ రోడ్డును రెండు లైన్ల రోడ్డు పనులు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. గతంలో ఎన్నడు లేని విధంగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జగదీశ్వర్ గౌడ్ ,వైస్ ఎంపీపీ అనురాధ పర్వత రెడ్డి,కో ఆప్షన్ సభ్యులు జమాల్ ఖాన్, మాజీ జెడ్పిటిసి పల్లె నర్సింగరావు, సర్పంచులు పోచమోని పార్వతమ్మ, కటికె మంజుల, రాములు నాయక్, నాయకులు మురళీధర్ రెడ్డి, యారం శేఖర్ రెడ్డి ఆయా గ్రామాల సర్పంచులు నాయకులు పాల్గొన్నారు.



# అమ్మవారి కృప అందరిపై వుండాలి

**షాద్ నగర్,విశాలభారతి:** గ్రామ దేవతలయిన పోచమ్మ, మైసమ్మ అమ్మవార్ల కృప అందరిపై ఉండాలని కేశంపేట సర్పంచ్ తలసాని వెంకట్ రెడ్డి అన్నారు. శ్రావణ మాసంలో ప్రతి సంవత్సరం నిర్వహించే బోనాలు ఈ సంవత్సరం అంగరంగ వైభవంగా నిర్వహించారు .ఈ సంధ్బంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరరం శ్రావణ మాసం ఆఖరులో అమ్మవారికి బోనాలను సమర్పించడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. ఈ సంవత్సరం అట్టహాసంగా పోతురాజుల విన్యాసాలతో భక్తులు అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి కానుకలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.



# అంగన్వాడిలను పర్మినెంట్ చేయాలి

**కాంగ్రెస్ నేత కాట శ్రీనివాస్ గౌడ్**

**పటాన్ చెరువిశాల భారతి :** అంగన్వాడిలను పర్మినెంట్ చేయాలని కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిన్నారం మండలం తహశీల్దార్ కార్యాలయం ముందు చేపడుతున్న అంగన్వాడీ ఉద్యోగుల నిరవధిక సమ్మెకు ఆయన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగులకు కనీస వేతనం, పర్మినెంట్ చేయడం, ప్రమాద భీమ కల్పించడం వంటి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అన్నారు. అంగన్వాడి ఉద్యోగుల పక్షాన కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, మండల్ ప్రెసిడెంట్ వడ్డె క్రిష్ణ, ఎంపీపీ రవీందర్ గౌడ్, లక్ష్మణ్, ఉప సర్పంచులు రమేష్, రవి, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్, ఎస్ సి సెల్ ప్రెసిడెంట్ మహేష్, మాజీ సర్పంచ్ జయప్రకాశ్, శంకరయ్య, పి.భాస్కర్, జిన్నారం యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ నరేందర్, సంజీవ, అశోక్, శివ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కె.ఎస్.జి యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లండి

- కనీస వేతనల అమలుకు సహకరించాలి
- సిఐటియు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గాంధీకి అంగన్వాడీల వినతి.




**శేరిలింగంపల్లి,విశాలభారతి:** తెలంగాణలోని అంగన్వాడీ టీచర్లు,ఆయాలు,హెల్పర్ల, నిరవధిక సమ్మెను గుర్తించి, తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం నుండి నిరసనలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో మంగళవారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని కలిసి తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరుతూ ఆయన నివాసంలో అంగన్వాడీ టీచర్ల తో కలిసి సిపిఐ (ఎం) పార్టీ సెక్రటరీ చల్లా శోభన్,సిఐటియు కార్యదర్శి కొంగరి కృష్ణ ల ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తుందని అందులో భాగంగా తెలంగాణ వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ టీచర్ల సమస్యలు ప్రభుత్వం త్వరలోనే పరిష్కరిస్తుందన్నారు. వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన చెప్పారు. ఎవరు ఆందోళనలు చెందవద్దని త్వరలోనే అంగన్వాడీలకు ప్రభుత్వం శుభవార్త తెలియజేస్తుందని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు నాగమణి, శ్రీలత,సువర్ణ,జ్యోతి,మనీలా, ఆయాలు అనిత,వరలక్ష్మీ, మౌనిక,శశికళ,రమ, తదితరులు ఉన్నారు.




# అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

- అంగన్వాడీలకు మద్దతుగా బీసీ ఐక్యవేదిక చైర్మన్
- భేరి రామచందర్ యాదవ్

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** తెలంగాణలో కొనసాగుతున్న అంగన్వాడీల నిరవధిక సమ్మెకు వివిధ ప్రజాసంఘాలు, పార్టీల నుండి వారికి మద్దతు లభిస్తుంది. ఈ నేపథ్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ అంగన్వాడీ టీచర్స్,వర్కర్స్ చేస్తున్న నిరవధిక సమ్మెకు బీసీ ఐక్యవేదిక నాయకులు మంగళవారం శేరిలింగంపల్లి మండల తాహాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన దీక్షలో కూర్చున్న అంగన్వాడీలకు మద్దతు తెలియజేశారు.ఈ సందర్భంగా ఐక్యవేదిక చైర్మన్ భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ అంగన్వాడీ టీచర్లకు మద్దతుగా బీసీ ఐక్యవేదిక ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కారం అయ్యేంతవరకు వారికి వెన్నుదన్నుగా ఉంటుందన్నారు. వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ని కలిసి ఆయన దృష్టికి తీసుకెళ్తామన్నారు.దాదాపుగా అంగన్వాడీలుగా సేవలు చేస్తున్నది బడుగు,బలహీన వర్గాల ప్రజలేనని,సామాజిక న్యాయం కోసం ఎన్ని పోరాటాలకైనా సిద్ధమేనని ఆయన స్పష్టం చేశారు.ఈ పోరాటంలో అన్ని రాజకీయ పార్టీల మద్దతుతో పాటు, వివిధ సంఘాలను కలుపుకొని పోతామన్నారు.అంగన్వాడీల సమస్యలు పరిష్కారం కొరకు ధర్నాలు,రాస్తారోకోలు,కలెక్టరేట్ ముట్టడిలు,చేయటానికి కూడా వెనకాడబోమని బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి అంగన్వాడీ టీ



# ప్రజా అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి

- రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నగేష్

**పటాన్ చెరువిశాలభారతి:**
ప్రజా అవసరాలకు అనుగుణంగా డివిజన్ పరిధిలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు రామచంద్రపురం కార్పొరేటర్ బురుగడ్డ పుష్ప నగేష్ అన్నారు. బస్తి దర్శన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం అధికారులత కలిసి డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీలో కార్పొరేటర్ పుష్ప పర్యటించారు. మల్లన్న గుడి వద్ద నుంచి హిందూ స్మశాన వాటిక వరకు సీసీ రోడ్ మంజూరు అయినట్టు తెలిపారు. రోడ్డు పనులకు స్థల పరిశీలన చేశామన్నారు. రామచంద్రపురం మెయిన్ రోడ్ రైల్వే ట్రాక్ నుంచి సండే మార్కెట్ మరియు హిందూ శ్మశానవాటిక వరకు 10 మీటర్ల రోడ్డుతో కలిసి డివైడర్, సెంట్రల్ లైటింగ్ తో సీసీ రోడ్ సుందరీకరణ, విస్తరణ చేపడతామన్నారు. రోడ్ మధ్యలో ఉన్న కరెంటు స్థంబాలు, ట్రాన్స్ఫార్మర్ లు, ఇంటర్నెట్ పోల్స్ లను తొలగించాలని ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ అధికారులను కార్పొరేటర్ పుష్ప సూచించారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ డీఈ నరేందర్,ఎలక్ట్రిసిటీ ఏఈ సంజీవ రావు,.నాయకులు సిఎం. మల్లేష్, మహిపాల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, చాకలి నర్సింహా, కృష్ణ గౌడ్, ప్రవీణ్, సత్తయ్య, నాయుడు, సర్కార్, సమీర్, రఫీక్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన విద్యార్థులకు సైన్స్ పై అవగాహన

**ముఖ్య అతిథిగా రానున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**




**పటాన్చెరువిశాలభారతి:** తెలంగాణ ప్రాంతంలోని గిరిజన/గ్రామీణ పాఠశాల విద్యార్థులలో శాస్త్ర విజ్ఞానం (సైన్స్)పై అవగాహన ఏర్పరచి, కార్యాచరణ ఆధారిత అభ్యాసం ద్వారా శాస్త్రం పట్ల వారి వైఖరిని మార్చే లక్ష్యంతో వైజ్ఞానిక ప్రదర్శన, క్విజ్ పోటీలను హెదరాబాద్ లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం నిర్వహించనున్నది. క్రిస్టలోగ్రఫీ సొసైటీ ఆఫ్ ఇండియా సౌజన్యంతో, విద్యార్థులకు చేరువయ్యే లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని జనగామ జిల్లా, పాలకుర్తి మండలంలోని గూడూరు గ్రామంలో ఈనెల 15వ తేదీన ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నట్టు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ ఎం.ఎస్. సురేంద్రబాబు, డాక్టర్ టీ.బీ.పాత్రుడు తెలియజేశారు. కార్యాచరణ ఆధారిత అభ్యాసం (యాక్టివిటి బేస్డ్ లెర్నింగ్) ద్వారా సైన్స్ పట్ల విద్యార్థులు, ఉపాధ్యాయులకు అవగాహన కల్పించి, వారి వైఖరిలో పరివర్తన తీసుకురావాలనే ఉద్దేశంతో దీనిని ఏర్పాటు చేయబోతున్నామన్నారు. పాలకుర్తి మండలం, ఆ చుట్టుపక్కల గిరిజన విద్యార్థులకు సమీకరించి, ప్రముఖ పరిశోధకులు, ఆచార్యులతో సైన్స్ ప్రాముఖ్యతను వివరించడం, సైన్స్ ఎగ్జిబిషన్ను ఏర్పాటు చేయడం, క్విజ్ పోటీలు, నమూనాల ప్రదర్శన వంటివి నిర్వహించనున్నట్టు వారు పేర్కొన్నారు. ఆయా పోటీల విజేతలకు నగదు పురస్కారాలతో పాటు ప్రశంసా పత్రాలను కూడా పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్ డాక్టర్ గుగులోత్ శంకర్ నాయక్ అతిథిగా పాల్గొంటారని కన్వీనర్లు వివరించారు. ఆసక్తిగల విద్యార్థులు తమ పేర్లను ఉచితంగానే నమోదు చేసుకోవచ్చన్నారు. ఈ ఎగ్జిబిషన్లో రసాయన, భౌతిక, గణిత శాస్త్ర నమూనాలను మాత్రమే ప్రదర్శించడానికి అవకాశం కల్పించనున్నట్టు వారు స్పష్టీకరించారు. మరిన్ని వివరాల కోసం కార్యక్రమ సమన్వయకర్తలు ప్రొఫెసర్ రాంబాబు గుండ్ల 70136 02236 / డాక్టర్ కటారి 9177712000లను సంప్రదించాలని, లేదా scienceexpo@gitam.edu కు ఈమెయిల్ చేయాలని సూచించారు.

# 'టీ' కు టికాన లేదు గాని ఏతులెందుకు..?!

- షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మాజీ ఉప సర్పంచ్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్
- చెక్కులిచ్చి ఏడాది అవుతున్న చెల్లవు ఎందుకు..?



**షాద్ నగర్,విశాలభారతి:** ప్రభుత్వం అభివృద్ధి పనులను చేయించుకుని కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించకుండా కాలయాపన చేస్తుందని, ఏళ్లు గడుస్తున్నా "టి" కు టికానా లేదుగాని ప్రభుత్వ ఏతులకు మాత్రం ఏమి తక్కువ లేదన్న చందంగా షాద్ నగర్ మున్సిపాలిటీ తీరు మారిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మాజీ ఉపసర్పంచ్ మొహమ్మద్ అలీఖాన్ బాబర్ విమర్శించారు. షాద్ నగర్ మున్సిపాలిటీలో 2022 నవంబర్ నుండి కాంట్రాక్టర్లకు ఇచ్చిన చెక్కులు పాస్ కాకపోవడం శోచనీయమని అన్నారు. ఆన్లైన్ టెండర్ల ద్వారా కాంట్రాక్ట్ పనులు పొంది అట్టి పనులను పూర్తి చేసి 2022 అక్టోబర్, నవంబర్ మాసంలో మున్సిపాలిటీ నుండి చెక్కులు ఇచ్చారని ఒక్క చెక్కు కూడా ఏడాది కాలం నుండి పాస్ కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చివరకు దినపత్రికలకు ఇచ్చిన చెక్కులు కూడా పాస్ కాలేదని విమర్శలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయా తేదీల్లో మున్సిపాలిటీ అధికారులు జారీచేసిన చెక్కుల వివరాలను మీడియాకు విడుదల చేశారు. ఎస్ టి ఓ కార్యాలయంలో ఇట్టి చెక్కులు సమర్పించిన 2023లో 11వ తేదీ నాటికి కూడా చెక్కులు నగదు రూపంలో చెల్లింపులు జరగలేదని విచారం వ్యక్తం చేశారు. 2023 ఫిబ్రవరి, మార్చి నెలలో జారీచేసిన చెక్కులు విడుదల చేశారని కానీ కొన్ని పాత చెక్కులు విడుదల చేయడం లేదని దీని వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. కాంట్రాక్టు పనుల ద్వారా ఉపాధి పొందే ఎంతోమంది డబ్బులు వెచ్చించి చివరకు నెలల తరబడి డబ్బులు విడుదల కాకపోతే వారి పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. కాంట్రాక్టర్ల బతుకులు ఆగమ్య గోచరంగా ఉన్నాయని అన్నారు. కొంతమంది దళారులు కాంట్రాక్టర్ల వద్ద పర్సంటేజీలు తీసుకొని చెక్కులు పాస్ చేస్తున్నారని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు. దీనిపై న్యాయ విచారణ చేయాలని పేర్కొన్నారు. అందుకే మున్సిపాలిటీ సిడిఎంఎ, మంత్రి కేటీఆర్, కలెక్టర్ అదేవిధంగా స్థానిక మున్సిపల్ కమిషనర్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్టు చెప్పారు. చెక్కులకు నిధులు విడుదల చేయకపోవడం పట్ల ఉన్నతాధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# దేవాలయ నిర్మాణానికి 'లక్ష' విరాళం అందజేసిన 'కాట'

**పటాన్ చెరువిశాలభారతి:** జిన్నారం మండలం లక్ష్మీపతిగూడెం గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయానికి పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ లక్ష రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, మండల్ ప్రెసిడెంట్ వడ్డె క్రిష్ణ, ఎంపీపీ రవీందర్ గౌడ్, ఉప సర్పంచులు అశోక్, రవి, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్, ఎస్సి సెల్ ప్రెసిడెంట్ మహేష్, మాజీ సర్పంచ్ జయప్రకాశ్, శంకరయ్య, జిన్నారం యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ నరేందర్, పట్నం శ్రీనివాస్, బి నర్సింహులు, పాషా, కుమ్మరి అశోక్, కె.ఆంజనేయులు, ఎం.ఆంజనేయులు, గణేష్, యాదయ్య, చిన్ను బాయ్, పట్నం వెంకటేష్, రాధాకృష్ణ, పి. బిక్షపతి, గోపాల్, షరీఫ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కె.ఎస్.జి యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజాధరణ ఓర్వ లేకనే అక్రమ అరెస్టు

**డెవలప్మెంట్ సొసైటీ ఫర్ ది డేఫ్ అధ్యక్షులు వల్లభనేని ప్రసాద్**



**హైదరాబాద్,విశాల భారతి:**
ప్రజల్లో టిడిపికి వస్తున్న ఆదరణను ఓర్వలేకనే చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేశారని డెవలప్మెంట్ సొసైటీ ఫర్ ది డేఫ్ అధ్యక్షులు వల్లభనేని ప్రసాద్ ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం తన కార్యాలయం నుండి పత్రికా ప్రకటన విడుదల చేశారు. దివ్యాంగులు బందిరులకు ఎలాంటి చదువుల నిమిత్తం లేకుండా ఉచితంగా 3 జి మొబైల్స్, మూడు చక్రాల మోటార్ వాహనాలను చంద్రబాబు నాయుడు పంపిణీ చేశారని గుర్తు చేశారు. ఎవరు చేయని విధంగా దివ్యాంగులకు సంక్షేమ పథకాలను అందించారని తెలిపారు. 14 సంవత్సరాలుగా ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడు ను కుట్ర పూరితంగా అక్రమ కేసుల్లో ఇరికించి అరెస్టు చేశారని ఆరోపించారు. తక్షణమే విడుదల చేయాలని ఏపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.